# 16. కుందేలు తెలివి



పాఠం



అనగనగా ఒక అడవి. ఆ అడవిలో ఒక కుందేలు ఉంది. దానికి ఒకరోజు సింహం కనిపించింది. కుందేలు భయంతో పరిగెత్తింది. అప్పుడు సింహం "ఆగు! నిన్ను వదిలి పెట్టను" అంది. కుందేలు గజగజ వణికింది. "నన్ను వదిలిపెట్టండి", అని వేడుకుంది. "అయితే నేనడిగే పొడుపు కథలకు సరైన జవాబులు చెప్పు, వదిలిపెడతాను. లేకుంటే, ఈ పూటకు నువ్వే నాకు ఆహారం," అంది సింహం. కుందేలు భయపడుతూనే సరేనన్నది. సింహం అడగడం మొదలుపెట్టింది.

సింహం : తెల్లటి పొలంలో నల్లటి విత్తనాలు. చేత్తో చల్లుతారు, నోటితో ఏరుతారు. ఏమిటవి?

కుందేలు : అక్షరాలు.

సింహం : చెయ్యని కుండ, పొయ్యని నీళ్ళు, వెయ్యని సున్నం, తియ్యగనుండు. అదేమిటి?

కుందేలు : కొబ్బరికాయ.

సింహం : అడవిలో పుట్టింది, అడవిలో పెరిగింది. మాయింటికొచ్చింది తైతక్కలాడింది. ఏమిటో చెప్పు?

కుందేలు : కవ్వం.

సింహం : తోక ఉంటుంది, జంతువు కాదు. ఆకాశంలో ఎగురుతుంది, విమానం కాదు. ఏమిటో చెప్పు.

కుందేలు : గాలిపటం.

సింహం : తండ్రి గరగర, తల్లి పీచుపీచు, బిడ్డలు రత్నమాణిక్యాలు. ఏమిటది?

కుందేలు : పనసపండు.

సింహం : అంతులేని చెట్టు. అరవైకొమ్మలు. కొమ్మ కొమ్మకు కోటిపూలు, అన్ని పువ్వుల్లో రెండే రెండు కాయలు. ఏమిటో చెప్పు.

కుందేలు : ఆకాశం, నక్షత్రాలు, సూర్యుడు, చంద్రుడు

"చిన్నదానివైనా తెలివిగా జవాబులు చెప్పావు. నీలాంటి తెలివిగలవాళ్లంటే నాకు చాలా ఇష్టం," అని సింహం కుందేలును మెచ్చుకున్నది. కుందేలు సంతోషంతో వెళ్లిపోయింది.

© SCERT not to be republished





## వినండి - మాట్లాడండి



(అ) కథను సొంతమాటల్లో చెప్పండి.

(ఆ) ఈ కథలో కుందేలు తెలివయినదా, సింహం తెలివయినదా? ఎందువల్ల?

(ఇ) ఒకరు సింహం లాగా - మరొకరు కుందేలులాగా అభినయించండి.



## చదవండి

(అ) కింది పొడుపు కథలను చదవండి. వాటిని జవాబులతో జతపరచండి.

1. తండ్రి గరగర, తల్లి పీచు పీచు,
   బిడ్డలు రత్నమాణిక్యాలు ఏమిటవి? — కవ్వం
2. అడవిలో పుట్టింది. అడవిలో పెరిగింది.
   మా ఇంటికొచ్చింది. తైతక్కలాడింది. ఏమిటది? — అక్షరాలు
3. తెల్లటి పొలంలో నల్లటి విత్తనాలు.
   చేత్తో చల్లుతారు. నోటితో ఏరుతారు. ఏమిటవి? — పనసపండు

(ఆ) కింది పదాలు చదవండి. వాటికి సంబంధించిన పొడుపుకథలు పాఠంలో ఉన్నాయి. వాటిని గుర్తించి చదవండి.

1. గాలిపటం    2. కొబ్బరి కాయ.

(ఇ) కింది పదాలు చదవండి. పొడుపు కథలకు జవాబులు కనుక్కోండి.

(చుక్కలు, కుర్చీ, రంపం, సూది, గుండుసూది)

- కాళ్లున్నా కదలలేనిది ____________
- రాజుగారి తోటలో రోజాపూలు. చూసేవారే గాని కోసేవారే లేరు ____________
- కన్ను ఉన్నా తల లేనిది ____________
- పళ్లు ఉన్నా నోరు లేనిది ____________
- తల ఉన్నా కండ్లు లేనిది ____________

© SCERT not to be republished

(ఈ) కింది బొమ్మలు చూడండి. వీటికి సంబంధించిన పొడుపుకథలు ఏవో చెప్పండి. జవాబును ☐ లో రాయండి.








ఆకాశంలో అంబు

అంబులో చెంబు

చెంబులో పాలు

ఏమిటది? ఏమిటది? ☐

పొద్దున్నే నిద్రలేస్తాడు

పగలంతా పరుగెత్తుతాడు

రాత్రయితే నిద్రపోతాడు

ఎవరది? ఎవరది? ☐





అమ్మ అంటే కలుస్తాయి

అయ్య అంటే కలవవు

ఏమిటవి? ఏమిటవి? ☐

నేలను నాకుతుంది

మూలన కూర్చుంటుంది

ఏమిటది? ఏమిటది? ☐



© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ



## రాయండి

(అ) తప్పులు సరిచేసి రాయండి. వాటిని ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.

ఉదా: కుదేలు   కుందేలు   కుందేలుకు దుంపలంటే ఇష్టం.

1) సిహం ______ ______

2) సుది ______ ______

3) కొబరికాయ ______ ______

4) చుకలు ______ ______

(ఆ) కింది బొమ్మలు చూడండి. వాటికి పొడుపు కథలు రాయండి.



ఉదా: నాకు నాలుగు కాళ్లు ఉంటాయి.

నేను 'అంబా' అని అంటాను

నేను పాలు ఇస్తాను. ఎవరినీ? ఎవరినీ?



1 ______

______

______



2 ______

______

______

© SCERT not to be republished



3



4

(ఇ) కుందేలు బొమ్మను గీయండి. దానిని గురించి నాలుగు వాక్యాలు రాయండి.



© SCERT not to be republished